VISALAANDHRA VIJAYAWADA, Phone 576 *** Regd No. H. 403


విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 197] విజయవాడ 20-10-1965 బుధవారం [4 పేజీలు 8 పై.

706477

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90



రక్షణ కృషికై ప్రజాసమీకరణ మన తక్షణ కర్తవ్యం

దేశంలో వెల్లువుకుతున్న సామ్రాజ్యవ్యతిరేకతనుదృఢతరంచేయాలని

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

దేశరక్షణను బలపర్చే లక్ష్య సాధనదృష్ట్యా ప్రజాసమస్యలు పరిష్కరించాలని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబరు 18

పాకిస్తాన్ దురాక్రమణనుండి దేశాన్ని రక్షించుకోవాలనే దీక్ష నేడు ప్రజానీకంలో వెల్లివిరుస్తున్నది. గత 18 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ప్రజలలో దేశభక్తి సమైక్యతాభావాలు వ్యక్తమౌతున్నాయి. ఈకాలంలో వెల్లువెత్తిన సామ్రాజ్యవాద వ్యతిరేకతను సుస్థిరంచేసే మరింత ముందుకు తీసుకుపోవడం కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కర్తవ్యం. ఈనాడు ప్రతి సమస్య దేశరక్షణతో ముడిపడి ఉన్నది. కనుక దేశరక్షణను బలపరచే కీలక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికి కమ్యూనిస్టుపార్టీ పూనుకోవాలి, అని పార్టీ సభ్యులకు సానుభూతిపరులను ఉద్బోధిస్తూ హైదరాబాద్‌లో అక్టోబరు 12-16 తేదీలలో సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి తీర్మానించింది.

"పాకిస్తాన్ దురాక్రమణ ఫలితంగా ఏర్పడ్డ రాజకీయ పరిణామాలు మనోహరంగా అను [illegible] పైన తీర్మానం పార ఇలా ఉంది.

భారతదేశంమీద పాకిస్తాన్ సాగించిన దురాక్రమణతో ప్రారంభమైన భారత పాకిస్తాన్ అప్రకటిత యుద్ధం దేశంలో నిరాకరణ పరిస్థితులను పెద్ద ఎత్తున కలిగించి వేసింది. ప్రజలలో పెద్ద రాజకీయ సంచలనం కలిగింది. గత 18 సంవత్సరాలలో మనం [illegible]

"మంటల బాంబులు వేశాం"

పాక్ సైనికాధికారి ప్రకటన

పెషావర్, అక్టోబరు 19

ఇటీవల భారత - పాక్ సంఘర్షణలలో తాము అమెరికన్ మంటల బాంబులను భారత దేశంపై ప్రయోగించినమాట నిజమేనని పాక్ వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటిస్తూ ఒప్పుకున్నారు.

అయితే ఆ బాంబులను తాను పరిమితంగా మాత్రమే వాడినట్లు ఆయన వివరించారు.

అమెరికా తయారుచేసిన ఈ మారణాస్త్రాలు వియత్నాంలో కూడా ప్రయోగింపబడుతున్న సంగతి పాఠకులకు విదితమే.

హనోయ్‌చే ఒకేరోజు 11 అమెరికా యుద్ధ విమానాల కూల్చివేత

హాంకాంగ్, అక్టోబరు 18

ఉత్తర వియత్నాంపై బాంబులు వేయటానికి వచ్చిన 11 అమెరికా యుద్ధ విమానాలను నిన్న ఒక్కరోజునే ఉత్తర వియత్నాం కూల్చివేసింది. అనేకమంది వైమానికులను బందీలుగా పట్టుకుంది.

ఈ విషయాన్ని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

అమెరికా యుద్ధ విమానాలు నిన్న నేడు కూడా ఉత్తర వియత్నాం దక్షిణ ప్రాంతంలో దర్యాప్తు కొనసాగించాయని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నేడు సైగాన్‌లో తెలిపారు.

హనోయ్‌కి ఉత్తరంగా 40 మైళ్ళదూరంలో ఉన్న వంతెనపై నిన్న తమ నౌకాదళానికి [illegible] చెందిన జెట్ [illegible] దాడిచేసిన సందర్భంగా మూడు జెట్ విమానాలు కూల్చివేయబడ్డాయని, నలుగురు వైమానికులు పారాషూట్ల సహాయంతో క్రిందికి దూకడం కనిపించిందని, బహుశా ఉత్తర వియత్నాంవారు వారిని బంధించి ఉండవచ్చునని ఆ ప్రతినిధి చెప్పారు.

గ్రోమికోతో స్వరణ్ సింగ్ సంభాషణ

ఐరాస అక్టోబరు 19

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నిన్న సాయంత్రం ఇక్కడ సోవియట్ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రోమికోతో భారత - పాక్ సమస్యలు గురించి ఒక గంట పైగా సంభాషించారు.

గ్రోమికో హవానా వెళ్ళి అక్కడినుండి మాస్కోకు బయలుదేరి వెళ్తారు.

భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగిన పోరాటం విరమణ స్థితి గురించి, నిరాయుధీకరణ పైనా వర్ధమాన రాజ్యాలవారు చేస్తున్న ప్రతిపాదనల గురించి వారు ఉభయులూ చర్చించుకొన్నట్లు తెలుస్తున్నది.

గత అనుభవందృష్ట్యా భారతదేశం భద్రతా సంఘ తీర్మానాన్ని దశలవారీగా మాత్రమే అమలు జరపగలదనే భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

అంతకుముందు పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఆంద్రీ గ్రోమికోతో మాట్లాడారు.

మద్రాసు మేయరు శ్రీ చిట్టిబాబు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు.

రష్యాకు పార్లమెంటరీ ప్రతినిధివర్గ పయనం

హైదరాబాదు అక్టోబరు 19

సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నాయకత్వాన పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేడిక్కడనుండి మాస్కోకు బయలుదేరింది.

ఈ ప్రతినిధి వర్గంలో ఆరుగురు పార్లమెంటు సభ్యులు కూడా వున్నారు. ఈ ప్రతినిధి వర్గం సోవియట్‌లో 3 వారాలపాటు పర్యటిస్తుంది.

ప్రతినిధివర్గానికి వీడ్కోలు [illegible] శ్రీ జె. సురేంద్రలాల్‌హాథీ సోవియట్ రాయబారి బెనెడిక్టోవ్ వీడ్కోలిచ్చారు.

స్వరణ్ సింగ్‌తో బొట్ఫికా భేటీ

ఐరాస అక్టోబరు 19

అల్జీరియా విదేశాంగ మంత్రి బొటెఫ్లికా నిన్న ఇక్కడ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకొని ఆఫ్రో-ఆసియా మహాసభకు సంబంధించిన విషయాల గురించి చర్చలు జరిపారు.

ఈ మహాసభ జరపడానికి అల్జీర్స్‌లో జరుగుతున్న సన్నాహాలను గురించి బొటెఫ్లికా వివరించారు.

నిజమైన మిత్రదేశం రష్యా

శ్రీ సత్యనారాయణసిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 18

సోవియట్ యూనియన్ భారతదేశానికి నూటికి నూరుపాళ్ళు నిజమైన మిత్రదేశమని పార్లమెంటరీ వ్యవహారాల, తపాలాశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు చెప్పారు.

కష్టకాలంలో మిత్రులెవరో [illegible] భారతదేశానికి సహకరించిన సోవియట్ యూనియన్ మన పక్షాన నిలబడిందని సోవియట్ పార్లమెంటు నవోస్ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలియజేశారు.

భారతదేశంలో పారిశ్రామిక ప్రగతికి సోవియట్ యూనియన్ అందజేసే సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని గూర్చి మాట్లాడుతూ భిలాయ్, నెవేలి, రాంచీ, బరౌనీలలోను, ఇంకా అనేక ప్రాంతాలలోను సోవియట్ నిర్మించిన భారీ ఫ్యాక్టరీలు భారత - సోవియట్ సహకారానికి, ఆ భేద్యమైన మిత్రత్వానికి చిహ్నాలుగా నేడు నిలిచియున్నాయని ఆయన చెప్పారు. శ్రీ సిన్హా నాయకత్వాన 11 మంది పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం రేపే సోవియట్ యూనియన్ వెళ్ళనున్నది.

సోవియట్ యూనియన్‌లో 8 రిపబ్లిక్‌లను ప్రతినిధివర్గం సందర్శిస్తుంది.

పాటన్ టాంకులు: సాబ్రే విమానాలు కొత్త మతాబాల మతలబులు

డెహ్రాడూన్, అక్టోబరు 18

నిన్న రాత్రి ఇక్కడ ప్రారంభమైన 'దీపావళి మేళా'లో ప్రజలు ... మేళాలో మేర్పాటైన ఒక స్టాల్‌లో పాటన్‌టాంకులు, శాబ్ర్ విమానాల బొమ్మలను అమ్మారు. ఒక మీట నొక్కగానే ఒక విమానం బయలుదేరి టాంకుమీద బాంబువేసి పడుతుంది.

ఈ బొమ్మలను భారతీయ వైమానికదళాలు తయారుచేశాయి.

ఈ ప్రదర్శనద్వారా వచ్చిన రెండు వేల రూపాయల మొత్తాన్ని దేశరక్షణనిధికి ఇవ్వాలని నిర్ణయించారు.

పఖ్తూన్ల స్వాతంత్ర్య పోరాటానికి భారత్ తోడ్పాటుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 18

[illegible] భారతదేశం తోడ్పడాలని [illegible] హింద్ మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. స్వాతి నేడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జరిగిన కేంద్ర మహాసభ [illegible] సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

"దేశ విభజనకు భారత్ అంగీకరించడంతో పఖ్తూన్ ఉద్యమానికి ప్రోత్సాహం లభించింది" అని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల సహకారానికి ప్రధానశాస్త్రి హ్వానం

అణ్వస్త్రాలు నిర్మించరాదన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ

ఔరంగాబాద్, అక్టోబరు 19

ప్రత్యేకంగా ప్రతిపక్షపార్టీల నాయకులతో సహా ప్రతిపక్షపార్టీల పూర్తి సహకారాన్ని మేము కోరుకుంటామని ప్రధాని శాస్త్రి నేడిక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో అన్నారు.

భారత ప్రభుత్వానికి ప్రతిపక్షపార్టీల తమ పూర్తి సహకారాన్ని అందజేశాయని, ప్రభుత్వం తీసుకున్న వైఖరిని వారు స్వాగతం పలికారని తెలియజేయటం సంతోషించదగ్గ విషయమని శ్రీ శాస్త్రి అన్నారు.

భారతదేశంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసే సమస్యపై పత్రికా విలేకరులు ప్రశ్నించగా ప్రతిపక్ష పార్టీల నాయకులనుండి ముఖ్య సమస్యగా వ్యక్తమైన సూచనలు రాలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

భారతదేశం అణుబాంబును తయారుచేయదనీ, అలాంటి విధానం భారతదేశానికి లేదని ప్రధానమంత్రి శాస్త్రి నేడిక్కడ అన్నారు.

ఢిల్లీకి వెళ్ళే ముందు బొంబాయి బయలుదేరేముందు 30 నిముషాలపాటు జరిగిన పత్రికా గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు.

ఇది భారత శాశ్వత విధానమా? అన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీ శాస్త్రి 'ఈ ప్రశ్న తర్వాత వేయవచ్చు' అని అన్నారు.

కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయంలో జరిగిన నష్టానికి పరిహారం లభించుతుందా అన్న ప్రశ్నకు సమాధానంగా అక్కడ జరిగిన నష్టాన్ని పాకిస్తాన్ భరించవలసి ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఇలా నేరుగా తీసుకోవటం ... ఈ విషయాన్ని నేను వెల్లడించదలచలేదు అని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇరానుతో సంబంధాలను మెరుగుపరచడానికి ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా? ... అని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత చైనాల మధ్య సరిహద్దు తగాదాను ... తన అధికారాన్ని [illegible] కాకుండా ... అని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

దేశరక్షణకు ప్రాధాన్యతనివ్వాలన్నాళ్ళకు ... 'మన ప్రణాళికను, కార్యక్రమాలను పూర్తిగా నిర్వహించడానికి సాధ్యమైనంత వరకూ ప్రయత్నించవలసిఉంది. అయితే ముఖ్యమైన కార్యక్రమాల ప్రాధాన్యత క్రమాన్ని మార్పు చేయవలసి ఉంటుంది' అని శ్రీ శాస్త్రి అన్నారు.

అధిక ప్రాధాన్యతనిచ్చే వాటిలో రక్షణ సన్నాహాలు, వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తి ఉంటాయని ఆయన అన్నారు.

ఇలాంటి విషయాలను పూర్తి చేయడంలో [illegible] తగ్గించాల్సిన అవసరం వుంటే తప్పక తగ్గించుకోవాలని ఆయన అన్నారు.

ప్రణాళికలో ప్రాధాన్యతగల సమస్యలు [illegible] సహకారాన్ని [illegible] అభివృద్ధి పథకాలలో [illegible] శ్రీ శాస్త్రి అన్నారు.

స్వయంసమృద్ధిగా వుండడానికి అన్ని విధాలా కృషిచేయాలనే ఈ లక్ష్యసాధనకు [illegible] ఉత్పత్తిదారులు, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, కార్మికులు [illegible] శ్రీ శాస్త్రి అన్నారు.

దసరా [illegible] ప్రణాళిక ప్రమాణాలపై [illegible] చేసే అవకాశం లేదని [illegible] సంభ్రమంగా మరణం పరిమితం కావడానికి ప్రయత్నిస్తున్నాం అని అన్నారు.

సాధారణ ఎన్నికలపై విలేఖరులు ప్రశ్నించగా 1967 సాధారణ ఎన్నికలు యథాప్రకారం జరుగగలవని ఆయన అన్నారు.

సంకాదీమహా నపుంసనకాల [illegible] ఒక నిర్ణయానికి రావడానికి ప్రభుత్వం ఏమైనా ఆలస్యం చేస్తున్నదని ప్రశ్నించగా ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం లేదని, కేంద్ర మంత్రి మండలి ఏర్పాటుచేసిన కమిటీ ఇంకా సమావేశం కాలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

అమెరికా పర్యటనను గురించి విలేకరులు ప్రశ్నించగా ... అమెరికా [illegible] అని ఆయన అన్నారు.

ఆఫ్రో-ఆసియా శిఖరాగ్ర మహాసభలో భారత దేశ తరఫున [illegible]

ప్రధాని శాస్త్రి ఢిల్లీ ప్రయాణం

ఔరంగాబాద్ అక్టోబరు 19

ప్రధానిశాస్త్రి ఈ వుదయం 9-10 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

బ్రిటిష్ ఓడల కంపెనీ చర్యకు బొంబాయి కార్మికుల నిరసన

బొంబాయి అక్టోబరు 19

బొంబాయి రేవు కార్మికులు, రవాణా కార్మికులు నేడు యిక్కడ మెకిన్నాన్ మెకెంజీ అనే బ్రిటిష్ ఓడల కంపెనీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేశారు.

ఈ కంపెనీవారు భారతదేశానికి దిగుమతి అయిన సరుకు ఉన్న ఒక ఓడను బొంబాయి రేవునుండి దర్జాగా కరాచీకి తప్పించారు.

అమెరికా కార్యాలయం ముందు జనసంఘ్ వారి ప్రదర్శనలు

న్యూఢిల్లీ అక్టోబరు 19

ఈరోజు ఉదయం అమెరికా రాయబార కార్యాలయంముందు జనసంఘం వాలంటీర్లు, ప్లేకార్డులను పట్టుకుని 6 వందల మంది జనసంఘ కార్యకర్తలు ప్రదర్శన జరిపారు.

భారత - పాక్ సంఘర్షణలో అమెరికా భారత వ్యతిరేక పాత్రను ఖండిస్తూ ఈ ప్రదర్శనలు జరిపారు.

అమెరికా వార్తాపత్రికలను వీరు తగులబెట్టారు.

నేపాల్ రాజు రాణి రత్న నిన్న ఉత్తర ప్రదేశ్‌లో నాలుగు రోజులపాటు పర్యటించి స్వదేశం చేరారు.

ఐరాస పరిశీలకుల సమక్షంలోనే పాక్ కాల్పులు: ఫాజిల్కా రంగంలో తిరిగి దురాగతాలు

ఐ. రా. స, అక్టోబరు 18

ఫాజిల్కా రంగంలో పాక్ సేనలు ఐ. రా. స పరిశీలకుల సమక్షంలోనే మనగస్తీ దళంపై మర తుపాకులతోనూ మోర్టార్లతోనూ కాల్పులు జరిపారు.

ఈ విషయాన్ని ఐ. రా. సలో భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి ఈనెల 15వ తేదీన ఒక లేఖలో భద్రతా సంఘ దృష్టికి తెచ్చారు.

పాక్ సేనలు రాజ్‌స్థాన్ చేసిన 12 యుద్ధ విరమణ ఉల్లంఘనలను గురించి ఈ లేఖలో శ్రీ పార్థసారథి భద్రతాసంఘానికి ఫిర్యాదు చేశారు.

భద్రతాసంఘం శ్రీ పార్థసారథి రాసిన లేఖను నేడిక్కడ ప్రకటించింది.

ఈనెల 11, 12 తేదీలలో సాంబా సెక్టార్, నౌషేరా రంగాలలో భారతదేశ స్థావరాలపై కాల్పులు జరిపిన విషయాన్ని భారత ప్రతినిధి ఈ లేఖలో తెలిపారు.

అఖ్నూర్‌రంగంలో పాక్ సేనలు సాగిస్తున్న సైనిక సన్నాహాలను గురించి ఫాజిల్కా రంగంలో ఐరాస పరిశీలకుల సమక్షంలోనే పాక్ సేనలు మరతుపాకులతోనూ మోర్టార్లతోనూ భారత గస్తీదళంపై కాల్పులు కొనసాగించడం గురించి శ్రీ పార్థసారథి ఈ లేఖలో తెలిపారు.

... మొత్తం పరిసరాలలో కాల్పులు జరుపుతూ అన్ని రంగాలలో తమ స్థానాలను బలపరచుకోవడానికి పాక్ సైన్యాలు ప్రయత్నిస్తున్నాయి.

ఐ. రా. స. పరిశీలకులకు నిరసనపు ఆవహేళన

గత 21 గంటలలో అఖ్నూర్ - కాశ్మీర్ ... [illegible]

త్రిచూర్‌లో లక్షన్నర మందితో గొప్ప ప్రదర్శన

పాక్ దురాక్రమణకూ, చైనా చర్యలకూ నిరసన: కమ్యూనిస్టుతదితర నాయకుల ప్రసంగాలు

త్రిచూర్, అక్టోబరు 18

పాకిస్తాన్ దురాక్రమణనూ, భారతదేశం పట్ల చైనా వైఖరినీ నిరసిస్తూ నేడు యిక్కడ లక్షన్నరమంది ప్రజలతో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో సుమారు 40 వేల మంది స్త్రీలు బాలికలు కూడా పాల్గొన్నారు.

ప్రదర్శకులు దేశరక్షణకృషిని సమర్థిస్తూ నాలుగువేల నినాదాలు ఇచ్చారు.

పౌరసమితి ఆధ్వర్యాన ఏర్పాటయిన ఈ ప్రదర్శనలో విద్యార్థి ఫోరమ్, ఎన్. సి. సి. నావికా స్కౌట్లు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ వృత్తుల వారు, ఉపాధ్యాయులు, పారిశ్రామికులు, కార్మికులు అన్ని వర్గాలవారూ పాల్గొన్నారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు, పార్లమెంటు సభ్యులు [illegible]

రక్షణ పరిశ్రమలు

[illegible]

చెక్ నాయకులతో బ్రెజ్నేవ్ చర్చలు

మాస్కో, అక్టోబరు 18

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ ప్రతినిధివర్గం చెకోస్లోవేకియా వెళ్ళారు. రెండురోజులుగా అక్కడ వుండి చెక్ నాయకులతో సంప్రదింపులు జరిపారు.

నంబూద్రిపాద్ ప్రాణరక్షణకు కేరళ గవర్నర్ అభయం

హోటల్ పార్టీ నాయకుని లేఖకు జైన్ జవాబు

తిరువనంతపురం, అక్టోబరు 18

తనను ఉరితీయాలంటూ కొందరు ప్రత్యక్షంగా బెదిరిస్తూ లేఖలు రాస్తున్నారని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ కేరళ గవర్నర్ శ్రీ జైన్‌కు వ్రాశారు.

తమ ప్రకటనలో ... ప్రకటనను శ్రీ నంబూద్రిపాద్ స్వయంగానే ఖండించవచ్చునని గవర్నర్ సమాధానం యిచ్చారు.

తనకు ప్రాణాపాయం వుందని మాజీ ముఖ్యమంత్రి చేసిన ఫిర్యాదుకు సమాధానంగా శ్రీ జైన్ తగు రక్షణ కల్పించవలసిందిగా పోలీసులకు [illegible]



విశాలాంధ్ర

తూర్పుపాకిస్తాన్‌లో ముసలం

వైరవకురా చెడేవు అన్నసూక్తి పాక్ నియంత అయూబ్‌ఖాన్‌లాంటి దుస్సాహసికుల నుద్దేశించే ఉద్భవించింది.

పాకిస్తాన్‌తో సఖ్యతగా ఉండాలనే విధానాన్ని గత 18 ఏండ్లుగా భారత దేశం అనుసరిస్తున్నది. కాగా భారత విద్వేషం పాక్ ప్రజలలో రెచ్చగొట్టి మతోన్మాద, యుద్ధోన్మాద విధానాల ద్వారా కాశ్మీర్‌ను కబళించాలనే దురాశతో అయూబ్‌ఖాన్ వ్యవహరిస్తున్నాడు. తత్ఫలితమే కాశ్మీర్‌పైనా భారత దేశంపైనా జరిగిన దండయాత్ర.

ఈ దుస్సాహసిక విధానాల పట్ల, తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ఎట్టి సానుభూతిలేదు. తూర్పుబెంగాల్ విప్లవ సమితి ఆధ్వర్యాన తూర్పు పాకిస్తాన్‌లో ప్రారంభమైన సహాయ నిరాకరణోద్యమం ఇందుకొక ప్రత్యక్ష తార్కాణం.

తూర్పు బెంగాల్ పేరుతో ఈ సమితి వ్యవహరించటంలోనే ఒక ప్రత్యేకత ఉంది. మతం వేరైనా బెంగాల్, తూర్పు బెంగాల్ ప్రజల, భాష, సంస్కృతులు ఒకటే. మతం కంటె భాషా సంస్కృతులు బలీయమనే వాస్తవాన్ని గుర్తు చేయడానికే విప్లవసమితి 'తూర్పు పాకిస్తాన్' అని కాక 'తూర్పు బెంగాల్' అని వ్యవహరిస్తున్నది ఇది ముదావహం.

"కాశ్మీర్ వివాదంపై తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ఎట్టి శ్రద్ధాలేదు. పశ్చిమ పాకిస్తాన్ వర్గాల పలుకుబడిని మొత్తం పాకిస్తాన్‌పై పెంపు చేసుకోవటానికే అయూబ్‌ఖాన్ ప్రభుత్వం ఈ సమస్యను లేవనెత్తింది. పాకిస్తాన్, చైనాలమధ్య ఒక రహస్య ఒప్పందం జరిగింది. కాశ్మీర్‌పై దాడిలో చైనా సహాయానికి ప్రతిగా తూర్పు బెంగాల్‌ను చైనా సైనిక స్థావరం చేయటానికి పాకిస్తాన్ అంగీకరించింది. తూర్పు పాకిస్తాన్ వాసులు రెండోతరగతి పౌరులస్థాయికి నెట్టివేయబడ్డారు. పశ్చిమ పాకిస్తాన్‌కు చెందిన వ్యాపార వర్గాల, పారిశ్రామిక వేత్తల దోపిడీకి గురి అవుతున్నారు."

ఇదీ తూర్పు బెంగాల్ విప్లవసమితి ప్రచురించిన కరపత్రంలోని సారాంశం.

కనుక పాకిస్తాన్ ప్రభుత్వంతో సహాయ నిరాకరణోద్యమం సాగించాలని స్వతంత్ర తూర్పు బెంగాల్ ప్రభుత్వ స్థాపనకే తోడ్పడగలదని విప్లవ సమితి తెలియజేసింది.

విప్లవ సమితి ప్రకటనలో వెల్లడించిన భావాలన్నీ భారతీయులకు ఇంతకు పూర్వమే విదితమైన అంశాలు. తూర్పు పాకిస్తాన్ ప్రజానీకం కూడా ఈ వాస్తవాలను గుర్తిస్తున్నది, కేవలం గ్రహించటమేకాక ఆ లక్ష్య సాధనకు ముందడుగు వేస్తున్నదనేదే ప్రస్తుతాంశం.

తూర్పు పాకిస్తాన్‌లో అడపాదడపా ప్రజాతంత్ర శక్తులు బలం [illegible]. సరిగ్గా రెండు నెలల క్రితమే జూలై ఆఖరు, ఆగస్టు మొదటి వారాలలో తూర్పు పాకిస్తాన్ రైల్వే కార్మికులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన సమ్మె చేశారు. భారత దేశంపై, పాకిస్తాన్ పాలకుల దురాక్రమణ యుద్ధం ముమ్మరంగా సాగిన సెప్టెంబరు నెలలో "హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి. భారతీయులతో మాకు వైరం లేదు" అనే నినాదాలతో తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకా నగరంలో గొప్ప ఐక్యతా ప్రదర్శన జరిగింది. ఇప్పుడు విప్లవ సమితి ప్రత్యక్షంగా సహాయ నిరాకరణోద్యమానికి పిలుపిచ్చింది.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజాతంత్ర శక్తులు ముందుకు సాగుతున్నప్పుడల్లా ఆ శక్తులను విచ్ఛిన్నం చేయటానికి, హిందూ ముస్లిం కలహాలను రెచ్చగొట్టటం పాక్ పాలకుల దుష్ట విధానంగా వుంది. తిరిగి ఇప్పుడు కూడా వారు అదేపద్ధతి నవలంబిస్తున్నారు. 'భారతదేశాన్ని అణచివేయాలి.' అనే యుద్ధోన్మాద నినాదంతో, వచ్చే శుక్రవారం, ఢాకాలో ప్రదర్శనలు జరపాలని తూర్పు పాకిస్తాన్‌లో అధికార పార్టీ అయిన ముస్లింలీగ్ పిలుపిచ్చింది.

ఈ దుష్టపన్నాగంయొక్క ఫలితాలు ఎలా వుంటాయో ఊహించటం అసాధ్యం కాదు. కనుక భారత ప్రభుత్వం రాయబారస్థాయిలో పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసనను పంపింది. తూర్పు పాకిస్తాన్‌లో [illegible] రక్షణ బాధ్యత విషయమై హెచ్చరిక చేసింది.

పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనడంలో భారతీయులందరూ అన్నిమతాలు, కులాలు, ప్రాంతాలకు చెందినవారు, అపూర్వమైన సమైక్య భావం ప్రదర్శించారు. ఆంగ్లో ఇండియన్ అయిన కీలర్ సోదరులు, ముస్లిం అయిన హమీద్‌లాంటివారు, సిక్కులు హిందువులు పార్శీలు, ఉత్తరాది దక్షిణాదివారు సర్వులూ దేశరక్షణ కృషిలో అపూర్వ త్యాగాలు ప్రదర్శించారు. తాము భారతదేశంపై దాడి చేస్తే, భారతదేశంలో మతకలహాలు ప్రజ్వరిల్లకపోతాయా అని ఆశించిన పాకిస్తాన్ పాలకుల పగటి కలలు ధ్వంసమయ్యాయి. ఇది పాక్ పాలకులకు కడుపుమంటగా ఉంది ఆ దుగ్ధతోనే తూర్పు పాకిస్తాన్‌లో మతకలహాలను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారు.

అదే సమయంలో పశ్చిమ పాకిస్తాన్ పాలకులు యుద్ధ విరమణ రేఖ పొడవునా తమ ఉల్లంఘనలను ఎక్కువ చేస్తున్నారు. సైనిక సావరాలను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నారు. ఆక్రమిత కాశ్మీర్‌లో వేలాది సాయుధ దుండగులకు తర్ఫీదు ఇస్తున్నారు తిరిగి పెద్ద ఎత్తున భారతదేశంపై దాడికి సన్నాహాలు జరుపుతున్నట్లే ఎంచవలసి ఉంటుంది

కనుక, భారత ప్రభుత్వం, ప్రజలు అప్రమత్తతతో ఉండవలసిన అవసరం ఎంతో ఉన్నది.

భారతదేశంపై దాడికి పాకిస్తాన్ పన్నిన సైనిక వ్యూహాన్ని బ్రిటిష్ నిపుణులే తయారుచేసినట్లు ఇప్పుడు వెల్లడవుతున్నది ఆ పధకమే నెరవేరివుంటే ఢిల్లీ కూడా పాకిస్తాను స్వాధీనం అయివుండేది. లాహోర్ రంగంలో భారతీయ సేనలు ఎదురుదాడి చేయకుండా ఉంటే బహుశా తమ దుష్టపధకాన్ని పాక్ పాలకులు అమలు పరచటానికి ప్రయత్నించి ఉండేవారు భారతీయ సైన్యాధికారుల దూరదృష్టి ఫలితంగా ఈ దుష్ట పథకం వమ్మైంది.

కాశ్మీర్‌పై పాక్ దాడి మూకలు 1948 లో దాడిచేసినప్పుడు బ్రిటిష్ అధికారులు వారికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. ఈనాడూ అదే విధంగా వ్యూహ నిర్మాణానికి తోడ్పడ్డారు. అంతేకాదు "మీకంత పెద్దదేశం ఉన్నదికదా కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు ఇచ్చివేయండి" అని బ్రిటిష్ పాలకులు తమకు సలహా ఇచ్చినట్లు ప్రధాని శాస్త్రి తన హైదరాబాద్ ఉపన్యాసంలో స్పష్టంగా వెల్లడించారు

ఈ సంఘటనలన్నిటి వెనుక బ్రిటిష్ పాలకుల హస్తం ఎంతగా వున్నదో అనుక్షణమూ వ్యక్తమౌతున్నది కనుక పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దేశ రక్షణ కవసరమైన చర్యలలో అంతర్భాగంగానే బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కూడా ఖచ్చితమైన వైఖరిని అవలంబించాలి. కామన్వెల్తు బంధనాలను తెంచివేసుకోవాలి

అలా చేయటంద్వారానే, భారతదేశానికి వ్యతిరేకంగా, ఏర్పడిన, పాకిస్తాన్, బ్రిటన్, అమెరికాల [illegible] కుట్రలు, అందుకు చైనా పరోక్ష కుమ్మక్కును అన్నిటినీ ధ్వంసం చేయగలం. దేశసమైక్యతను, స్వాతంత్ర్యాన్ని దృఢతరం చేసుకోగలము.

ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు ఢిల్లీ సుముఖత

న్యూఢిల్లీ, అక్టోబరు 18

ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటుకు భారతదేశం పూర్తి సుముఖంగా ఉన్నదని, ఆధికారికంగా తెలిసింది.

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి అటువంటి బ్యాంకు అవసరమని, ఆసియా, దూర ప్రాచ్య దేశాల కమిషన్ సూచించింది.

బ్యాంకు నిబంధనావళిని రూపొందించటానికి ఈనెల 20 వ తేదీన జరిగే సమావేశానికి భారతదేశ ప్రతినిధిగా, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి హాజరవుతారు.

ఈ బ్యాంక్ నిధికి మొదట అమెరికా 20 కోట్ల డాలర్లు ఇస్తానని [illegible]. మిగతా పారిశ్రామిక దేశాలుకూడా ఈ బ్యాంకు నిధికి ధనాన్ని సమకూర్చగలవని భావిస్తున్నారు.

బ్యాంక్ కేంద్ర కార్యాలయం మనీలాలో ఉండాలని ఫిలిప్పైన్స్ సూచించింది. లేదా టోకియోలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయవచ్చు.

సామ్రాజ్యవాదుల కుట్రలకు తోడ్పడుతున్న చైనా వైఖరి

(1 వ పేజీ తరువాయి)

లయినాయి. మహమ్మదీయులకు దేశభక్తి లేదని, వారంతా పాకిస్తాన్ అనుకూలురని, జనసంఘం చేస్తున్న ప్రచారానికి అవకాశమే దొరకలేదు. దేశమంతటా ముఖ్యంగా కాశ్మీర్‌లో ముస్లిం ప్రజలు దేశరక్షణకు పూనుకొనటం, హిందూ మతోన్మాదులనోరు కట్టించింది. సాయుధ దళాలలోని ముస్లింవీరుల త్యాగం ప్రజలను ముగ్ధులను చేసింది. భారత సామాజిక వ్యవస్థలోని లౌకిక శక్తులు, పుంజుకున్నాయి. మతోన్మాదశక్తులు తాత్కాలికంగా తల ఒగ్గినాయి. దేశంలో సమైక్యతా భావం వ్యాపించింది. శత్రు సమూహ కీలకమైన [illegible] మహమ్మదీయ యోధుడు అమరజీవి అబ్దుల్ హమీద్ ఇతర అనేకమంది అజ్ఞాత వీరులు భారత జాతియైక్యతను పెంపొందింప చేశారు. ఆంధ్ర యువకుడు సుబేదార్ రామభద్రరాజు శత్రు సమూహము నుండి అమృతసర్‌ను కాపాడి పంజాబీ ప్రజలకు ఆప్తుడయ్యాడు.

ఒక్క మాసంలో ప్రజల రాజకీయ భావాలలో గత రెండు దశాబ్దాలలో కలిగిన దానికన్న ఎక్కువ మార్పులు వచ్చాయి కమ్యూనిస్టు పార్టీ ప్రచారం చేస్తున్న అనేక భావాలు (సామ్రాజ్యవాద వ్యతిరేకత, సోవియట్ స్నేహం జాతీయ పరిశ్రమల నిర్మాణం వగైరా) యుద్ధం మూలంగా ఎక్కువ ప్రజానీకంలో వ్యాపించి అంగీకారం పొందుతున్నాయి.

కాంగ్రెసు లోపల, బయటవున్న మితవాద శక్తులు ఈ కాలంలో డిఫెన్సులో పడ్డాయి. 1962 లో చైనా దురాక్రమణ సందర్భంలో వలే సామ్రాజ్యవాదుల సైనిక సహాయాన్ని తెచ్చుకోమ్మని చెప్పలేక పోయాయి. మనదేశం అనుసరిస్తున్న అలీన విధానంపైన, స్వతంత్ర ఆర్థిక విధానంపైన దాడిచేయలేక పోయాయి.

కాంగ్రెసు లోపల బైటా వున్న అభివృద్ధికర శక్తులు ఉత్సాహం పుంజుకున్నాయి. మొత్తం మీద చూస్తే పరిస్థితుల ప్రభావం వలన కాంగ్రెసులోనూ, కాంగ్రెసు ప్రభుత్వంలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేకత పెరిగింది. ఆంగ్లోఅమెరికన్ [illegible] పట్ల మన విధానాన్ని పునరాలోచించాలని, మన కాళ్ళమీద మనం నిలబడాలని ప్రభుత్వ వర్గాలే ప్రకటనలు చేస్తున్నాయి

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య చెలరేగిన యుద్ధాన్ని ఆపివేసి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి సోవియట్ యూనియన్ కృషిచేసింది. మరొకప్రక్క ఈ క్లిష్ట సమయంలో కాశ్మీరు భారతదేశంలో భాగమనే స్పష్టమైన వైఖరి తీసుకొని, మన దేశానికి దౌత్యరీత్యాను, ఆయుధ సరఫరా విషయంలోనూ పెద్ద సహాయం చేసింది. సోవియట్ యూనియన్ యొక్క పాత్రను ప్రభుత్వం బహిరంగంగా హర్షించింది. సోవియట్ యూనియన్ సాయంతో రక్షణ పరిశ్రమలు నిర్మించుకోవాలనే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ ఘటనలన్నీ సామ్రాజ్యవాద వ్యతిరేకత ప్రజలలోనూ, ప్రభుత్వంలోనూ ఎలా పెరిగినదో రుజువు చేస్తున్నాయి.

కాని ఈ సామ్రాజ్యవాద వ్యతిరేకత స్థిరంగా వుంటుందని భావించ [illegible] బూర్జువావర్గ స్వభావం ఊగిసలాటలతో కూడింది. అందుచేత, ప్రజాతంత్ర ఐక్యం కల్పించి ఈ సామ్రాజ్యవాద వ్యతిరేకతను బలపరచి మరింత ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం వున్నది.

చైనా పాత్ర

చైనా అనుసరించిన జాతీయ దురహంకారంతో కూడిన, యుద్ధాన్ని రెచ్చగొట్టే విధానం ప్రజలలో వచ్చిన ఈ సామ్రాజ్యవాద వ్యతిరేకత మరింత పెంపొందటానికి గల అవకాశాన్ని భంగపరిచింది. సామ్రాజ్యవాదుల ఆయుధాలతో, వారి మద్దతుతో పాకిస్తాన్ దురాక్రమణను సాగించింది. సామ్రాజ్యవాదుల సాయంతో భారతదేశం పాకిస్తాన్ మీద దాడిచేస్తున్నట్లు పాకిస్తాన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా [illegible] యుద్ధం సాగిస్తున్నట్లు చిత్రించి తన అవకాశవాదాన్ని కప్పిపుచ్చుకో ప్రయత్నించింది. పాకిస్తాన్‌కు మద్దతుగానే చైనా భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితి కల్పించింది. పాకిస్తాన్ యుద్ధవిరమణకు అంగీకరించకుండా చేయ్యాలని [illegible] కృషిచేసింది,

సామ్రాజ్య వ్యతిరేక శిబిరం ఐక్యతను భగ్నపరుస్తూ ప్రపంచవ్యాపితంగా చైనా అధినేతలు అనుసరిస్తున్న వైఖరే ఈ సందర్భంలో కూడ వ్యక్తమయింది. ఆసియా ఖండంలో ఇరుగు పొరుగు దేశాలైన భారత-పాకిస్తాన్ మధ్య తగవును పెంచే విధానం అవలంబించి, ఆఫ్రో-ఆసియన్ దేశాల సమైక్యతకు తీరని హాని కలిగించడంద్వారా సామ్రాజ్యవాదుల కుట్రలకు సహాయపడింది ఈ యుద్ధం ఎడల చైనా అనుసరించిన విధానం, సోషలిస్టు దేశాలు అనుసరించదగిన సామ్రాజ్యవాద వ్యతిరేక విధానంకాదు, నీతి రహితమైన పవర్ పాలిటిక్సు యుద్ధాన్ని విస్తరింపచేయాలనే ప్రమాదకరమైనవిధానం,

పోటీపార్టీ అయోమయస్థితి

పోటీపార్టీ ఈ యుద్ధసమయంలో ఖచ్చితమైన వైఖరి తీసుకోలేక పోయింది. మొదట రెండు వారాలపాటు [illegible] లేదని ప్రకటించారు. కాని ప్రధాన [illegible] చెయ్యడానికి వీలులేనప్పుడు [illegible] దేశ రక్షణను బలపరుస్తాం అని ప్రకటించారు. కాని ఈ యుద్ధ సందర్భంలో ప్రధానంగా పార్టీ నిర్దిష్టంగా చెప్పవలసిన విషయాలను మాత్రం దాటవేస్తూ వచ్చారు.

పాకిస్తాన్ నాయకులను దురాక్రమణ [illegible] సమాధానం ఇవ్వలేకపోయారు [illegible] మార్క్సిస్టులు అయినవారు [illegible] తమ వైఖరి ఎలా నిర్ణయించుకోవాలో [illegible] (1) [illegible] (2) [illegible] మన [illegible]

యున్నారు. వాటిని వ్యతిరేకిస్తాం. రెండవరకమైన ధర్మయుద్ధాలు వాటిని బలపరుస్తాం ఇదీ మార్క్సిస్టు అవగాహన. కాని ఈ యుద్ధపు స్వభావాన్ని నిర్ణయించకుండానే, యుద్ధ ప్రయత్నాలను బలపరుస్తాం అంటున్నారు. 'మార్క్సిస్టులు', ఈ 'మార్క్సిస్టులు' పాకిస్తాన్ ప్రారంభించిన యుద్ధాన్ని దురాక్రమణ అని స్పష్టంగా చెప్పరు. కాని భారత దేశపు యుద్ధ ప్రయత్నాలను బలపరుస్తాం అంటారు దీనిబట్టి వారు ఎంత అయోమయ స్థితిలో వున్నారో వారి పికింగువాద రాజకీయాలకు వాస్తవ పరిస్థితులకు ఎంత వైరుధ్యం ఉన్నదో స్పష్టమవుతున్నది పికింగువాద రాజకీయాల దివాలాకోరుతనం ఇలాంటి క్లిష్ట పరిస్థితులలోనే స్పష్టంగా బహిర్గతమవుతున్నది.

సామ్రాజ్యవాద సైనికకూటాలలో పాకిస్తాన్ భాగస్వామి. సామ్రాజ్యవాదులు ఇచ్చిన ఆయుధాలతోనూ, వారి రాజకీయ మద్దతుతోనూ పాకిస్తాన్ మనదేశంపై ఈ దురాక్రమణను సాగించింది.

దీనిని ఒక మతయుద్ధంగా చిత్రించి మతోన్మాదాన్ని రెచ్చగొట్టడంద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక శిబిరాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించింది. ఈ యుద్ధానికి సామ్రాజ్యవాదుల ప్రోత్సాహమేగాక, చైనా ప్రోత్సాహం కూడా తోడయింది.

ఈపరిస్థితులలో చైనాను ఖండించకుండా సామ్రాజ్యవాదులను ఖండించడం దూరంగా వుంటుంది. అందుచేత పోటీపార్టీ వారు యుద్ధంలో సామ్రాజ్యవాదుల పాత్రను ఖండించడం కూడా మానివేశారు. సామాన్య ప్రజలు సైతం, సామ్రాజ్యవాదుల దుష్ట పాత్రను గుర్తించి "కామన్ వెల్తునుండి వైదొలగాలి" అంటున్న సమయంలో, పోటీపార్టీవారు ఆ నినాదం వాళ్ళ [illegible] వేసింది. సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువలో పాత్ర ధారులు కాలేక ఏకాకులయ్యారు.

ఈ పికింగువాదులు పోటీపార్టీని [illegible] ఆ పోరాటం కూడా [illegible] అయింది. వాళ్ళ పార్టీని ఆ మోహమయంలో పడవేసింది.

పాకిస్తాన్ దురాక్రమణ చేసిందని వారి కేరళ కమిటీ తీర్మానించింది. దాని ప్రతినిధి శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ ప్రకటనలో [illegible]. ఎక్కువరేమైనా అనే పోటీ పార్టీ [illegible] అంతకంటె ముందుకు వచ్చి పై ప్రకటనలన్నీ [illegible] పికింగువాదపు పంధాను ఖండించలేను. పికింగు వాదం. అరకొర అవగాహనను యుద్ధ పరిస్థితులకు మధ్య వున్న వైరుధ్యం. ఆపార్టీకి కొంత గందరగోళం కలిగించిందని మాత్రం చూపుతున్నాయి

కర్తవ్యాలు

భారత పాకిస్తాన్ వివాద యుద్ధరంగం నుంచి దౌత్యరంగానికి మారింది. [illegible] పరిస్థితి [illegible] పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖను తరుచు ఉల్లంఘిస్తున్నది [illegible] ఆయుధాలు తిరిగి అమెరికానుండి సంపాదించాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. టర్కీద్వారా ఆయుధాలను [illegible] డాల్య

స్థాయిలో సామ్రాజ్యవాద దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్నాయి. యుద్ధవిరమణరేఖ పర్యవేక్షణ నియామకంలోనే ఆ కుట్రలు కనిపిస్తున్నాయి ఆహార కరువును ఉపయోగించి భారతదేశంపై ఒత్తిడి తేవడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. అందుకే గోధుమల సప్లయికి దీర్ఘకాల ఒప్పందం నిరాకరించింది.

కాబట్టి నిత్యమూ పాకిస్తాన్ దాడి ప్రమాదం చైనా బెదిరింపులు, సామ్రాజ్యవాదుల కుట్రలూ ఒత్తిళ్ళు ఇకా కొనసాగుతూనే ఉంటాయి కాశ్మీరును పాకిస్తానుకు అప్పగించాలనే వాళ్ళు జనవాక్యసేకరణ చెయ్యాలనేవాళ్ళూ ఉండనే ఉంటారు. స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ ఈ పాటే పాడుతున్నాడు భారతదేశంలో పెరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేకతను చల్లార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పరిస్థితులలో వచ్చిన మార్పును పార్టీ మొత్తంగా అర్థం చేసుకొని ఈ పరిస్థితుల కనుగుణమైన రాజకీయ ప్రజాకార్యక్రమాలను రూపొందించుకోవాలి. ఈ పరిస్థితులకు అనుగుణమైన రాజకీయ ప్రజాకార్యక్రమాలను తీసుకున్నప్పుడే మన పార్టీ దేశంపట్ల, ప్రజలపట్ల తన బాధ్యతను నెరవేర్చి, సామ్రాజ్య వ్యతిరేక అభివృద్ధి కాముక శక్తులన్నింటినీ ఐక్యపరచ గలుగుతుంది

ఈ కాలంలో మన పార్టీ సాగించే రాజకీయ ప్రజా కార్యక్రమాలలో ఇతర పార్టీల వారిని, ముఖ్యంగా కాంగ్రెసు వాదులను, శక్తులను కలుపుకొని రావడానికి అవకాశాలు పెరిగాయి అందుచే కాంగ్రెసు వారితోనూ, ఉన్నచోట్ల సోషలిస్టులతోనూ కమిటీ స్థాయిలోనూ, వ్యక్తిగతంగానూ సంబంధాలు పెట్టుకొని ఐక్యంగా ఆందోళన సాగించడానికి ప్రయత్నించాలి.

ఈనాడు ప్రతి రాజకీయ సమస్య ప్రతి ప్రజాసమస్య దేశరక్షణ సమస్యతో ముడిపడివున్నది. ప్రతి రాజకీయ సమస్యను ప్రజా సమస్యను దేశరక్షణను బలపరచే లక్ష్యంతో పరిష్కరించడానికి పూనుకోవాలి ప్రతి సమస్యను దేశరక్షణకు జోడించినప్పుడే [illegible] ప్రజానీకాన్ని సమీకరించి, విజయం సాధించగలము.

రాజకీయ కర్తవ్యాలు

— దేశరక్షణను బలపరచడమనేది మన రాజకీయ ప్రచార, ఆందోళనల పునాదిగా వుండాలి. మనం నడిపే రాజకీయ కాంపెయిన్‌లో ఈ దిగువ విషయాలపై కేంద్రీకరించాలని కేంద్రకార్యవర్గ తీర్మానంలో చెప్పబడింది.

— 'కాశ్మీరు సమస్యపై వివరణ'

— భారత భూభాగ సమగ్రతను కాపాడుట.

— ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులయొక్క కుట్రలను, కుయుక్తులను విస్తృతంగా బహిర్గతం చేయుట.

— కామన్‌వెల్తునుండి వైదొలగాలి, అనే నినాదం [illegible].

— చైనా అనుసరిస్తున్న అవకాశవాదాన్ని, తగవును పెంచే విధానాన్ని నిరంతరంగా బహిర్గతం చేయుట.

— మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను నివారించుట, [illegible] బహిర్గతం చేయుట.

— సోవియట్ యూనియన్‌తోనూ, ఇతర మిత్ర [illegible] దేశాలతోనూ సహకారాన్ని పెంపొందించుట

— శాంతి, స్వాతంత్ర్యాల కొరకు [illegible] పోరాడుట.

— మత సామరస్యంకోసం పోరాడుట

— ఆహార ప్రజాసమస్యలకొరకు పోరాడుట.

మన రాజకీయ ప్రచారానికి పునాదిగా [illegible] నవంబరు ఆఖరు వరకు [illegible] ప్రచారం సాగాలి ప్రభుత్వ విధానాల చాలీచాలనితనాన్ని అంతర్జాతీయంగానూ [illegible] మొగ్గుబాటుచేసి నిలకడగా అలీన విధానం, [illegible] మనం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఈ లక్ష్యసాధనకు ఎదురయ్యే అడ్డంకులు [illegible] మన దేశభద్రతకు రక్షణకు ప్రమాదకరంగా తయారైన సామ్రాజ్యవాదులతోనున్న రాజకీయ, ఆర్థిక బంధాలను తెంచి వేయాలి, కామన్‌వెల్తు నుండి వైదొలగుట [illegible] మనదేశం తీసుకోవాల్సిన రక్షణాకరవ్యాలు

పార్టీ సాగించే రాజకీయ ప్రచారానికి ఒక నిర్మాణరూపం కూడా ఇవ్వవలసివున్నది దానికొరకు జిల్లాలలో స్థాయిలో క్విట్ కామన్ వెల్తు సమన్వయ [illegible] చేయాలని సమస్యను ఆరగాలి. జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ రాజకీయ పార్టీలను ఈ సమస్యలో కలిసివచ్చేవిధంగా మన పార్టీ కమిటీలు [illegible] ఈ సమస్యలు [illegible] ఐక్య కమిటీలను ఏర్పాటు చేయాలి, [illegible] లక్ష్యాలను సాధించడానికి ఆందోళన సాగించడానికి ఐక్యకమిటీలను నిర్మాణం చేయాలి. రాబోయే కాంగ్రెసు [illegible] సమావేశంలో మన పార్టీ పై రెండు సమస్యలపైన తీర్మానాలు ప్రతిపాదించాలి.

విస్తృత సమీకరణ

నవంబరు ఆఖరులోగా ప్రతి తాలూకాలోనూ ఒక బహిరంగ సభ జరపాలి. [illegible] కరపత్రాలువేసి వచ్చినవారితో బహిరంగసభలు జరిపేటట్లుగా వుండాలి తాలూకాలో జరిగే [illegible] ఒక ర్యాలీ చేయాలి, [illegible] ప్రజలను బహిరంగసభకు తీసుకురావాలి. రాష్ట్ర [illegible] ముఖ్యపట్టణాలను సమీకరించి [illegible] నిర్మాణయుతంగా [illegible] కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. 400 బహిరంగ సభలలో 10 లక్షల ప్రజానీకాన్ని సమీకరించే లక్ష్యంతో మన ప్రచారం సాగాలి

మన రాష్ట్రంలోని శాసనసభ్యుల పార్లమెంటు సభ్యులను ఆ యా పార్టీలవారిని కలుసుకొని క్విట్ కామన్‌వెల్తు [illegible] జాతీయ [illegible] ప్రకటనలు చేయడానికి కృషి చేయాలి

— వివిధ పరిషత్తులలోనూ పంచాయితీ సమితులలోనూ ఈ సమస్యలపై తీర్మానాల ప్రవేశపెట్టి ఆమోదింపచేసేటట్లు తీవ్రంగా కృషిచేయాలి. గ్రామపంచాయతీలు కూడా ఈ సమస్యలపై తీర్మానాలు చేసేటట్లు కృషిచేయాలి

— మనరాష్ట్రంలో వున్న కవులను కళాకారులను కలుసుకొని వారిచేత ఉమ్మడి ప్రకటన ఇప్పించడానికి పూనుకోవాలి.

— [illegible] ఈ సమస్య తీర్మానం చేసేటట్లుగా కృషిచేయాలి.

— సోవియట్ యూనియన్ ఈ ఘర్షణలో తీసుకున్న విధానంవల్ల ప్రజలలో సోవియట్ యూనియన్ పట్ల అపారమైన సానుభూతి పెరిగింది. అన్నిపట్టణాలలోనూ భారత సోవియట్ స్నేహసంఘాలను నిర్మాణం చేయడానికి పూనుకోవాలి.

ఆహార సమస్య

అమెరికా సామ్రాజ్యవాదులు పి. యల్. 480 ద్వారా ఇచ్చే ఆహారధాన్యాలను రాజకీయ వత్తిడికి ఉపయోగిస్తున్నారు అందుచే అమెరికా సహాయంపైన ఆధారపడని ఆహార విధానాన్ని రూపొందించుకోవాలి అందుచే నేడు ఆహార సమస్య కేవలం [illegible] సమస్యకాక [illegible] సమస్యలుకూడా [illegible] చేయవలసివున్నది ఆహార సమస్యపై ఆందోళనను, రేషనింగు ప్రవేశపెట్టుట, ప్రభుత్వమే ధాన్య వ్యాపారాన్ని తీసుకొనుట ఆహారధాన్యాల ధరలను కంట్రోలు చేయుట అనే సమస్యలకే పరిమితం చేస్తే చాలదు ఆహార ఉత్పత్తి పెంచడానికి మార్గాలను కూడా మనం సూచించాలి రైతులకు సకాలంలో ఎరువుల సప్లయి, వారికి ప్రభుత్వం రుణాలు ఇవ్వటం సాగుకు లాయకైన బంజర్లను సాగులోనికి తీసుకొనిరావటం, బంజర్లను వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు పంచటం, చెరువులు, కాల్వలు మరమ్మతు వగైరా నిర్మాణ కార్యక్రమానికి ఈనాడు ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్నది ఈ సమస్యపై బహిరంగసభలలో ఉపన్యాసాల ద్వారానే సంతృప్తి పడరాదు. ఈ సమస్యలపై పార్టీ నిత్యనిర్మాణ కార్యక్రమానికి పూనుకోవాలి.

నిర్మాణయుతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టే విజయాలు సాధించడానికి అవకాశాలున్నాయి దేశం స్వయంపోషకం కావాలి అనే జాతీయ నినాదంలో భాగంగానే ఈ సమస్య [illegible] విజయాలు సాధించాలి.

కార్మిక సమస్యలు

ఈనాడు మనం దేశరక్షణను దృష్టిలో పెట్టుకొని కార్మిక సమస్యలను పరిష్కరించే మార్గం ఆలోచించాలి. కార్మికవర్గం దేశ రక్షణకొరకు ఉత్పత్తిని పెంచడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.

కాని పెట్టుబడిదారులు యీ యుద్ధపరిస్థితులను లాభసాటిగా ఉపయోగించి తమ లాభాలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తే కార్మికవర్గం ప్రతిఘటించి తీరుతుంది. బోనస్ సమస్య పైన, ధరలపెరుగుదలకు అనుగుణంగా జీతాల పెంపుదలకొరకు [illegible] సమస్యలపై ఆందోళన పోరాటాలు సాగించవలసి యుంటుంది ఈనాడు కార్మికులకోర్కెలను [illegible] దేశరక్షణకు ప్రమాదకర మనే విషయాన్ని మన పార్టీ స్పష్టంచేయాలి, కారణమేమంటే మన దేశరక్షణకు అవసరమైన పారిశ్రామిక పునాదిని [illegible] కార్మికులు చేయలేరు కార్మికులకోర్కెలను పరిష్కరించుట ద్వారానే పారిశ్రామిక ఉత్పత్తి పెంచి దేశరక్షణకు తోడ్పడ గలుగుతాయి

మత సామరస్యం

మన రాష్ట్రంలో సుమారు 30 లక్షలమంది ముస్లిములున్నారు ఈ యుద్ధంలో హిందూ ముస్లిం ఐక్యత ప్రదర్శించబడింది. యుద్ధరంగంలో హిందూ ముస్లిం పరస్పరం రక్తాన్ని ధారపోశారు [illegible] మత కలహాలకు ప్రాతిపదిక [illegible] పరిస్థితులలో వచ్చే మార్పులనుబట్టి హిందూ మతోన్మాదులు మతకలహాలు రెచ్చగొట్టే ప్రమాదమున్నది మన పార్టీ ముస్లిం ప్రజానీకంలో సత్సంబంధాలు పెంచుకొని ముస్లిం మైనారిటీ హక్కుల కొరకు మన పార్టీ నిలబడుతుందని, వారి రక్షణకొరకు నిలబడుతుందని చెప్పాలి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే శక్తులను ప్రతిఘటించి జాతీయ సమైక్యతాభావాన్ని పెంపొందించే కృషిని నిర్విరామంగా సాగించాలి.

శాంతిసేనల నిర్మాణం

ఉత్సాహవంతులైన యువకులను వాలంటీర్ల దళాలలో సమీకరించి శిక్షణ ఇప్పించి దేశరక్షణ కార్యకలాపాలకు మతసామరస్యాన్ని కాపాడే [illegible] పరిష్కరించే [illegible] ఇందుకు అన్ని స్థాయిలలోనూ పార్టీ కమిటీలు తక్షణం పూనుకోవాలి

వైజ్ఞానికోద్యమం

దేశంలో నేడు సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాచైతన్యము [illegible] సమైక్యతా భావం ముందెన్నడూ లేనంతగా పెంపొందింది యుద్ధరంగంలో మన సైనికుల పరాక్రమ వీరోచిత గాధలు వింటున్నాము దేశాన్ని రక్షించుకోగలమనే ఆత్మ విశ్వాసం మనలో కలిగింది. అధికోత్పత్తికి సంబంధించి ప్రజల నెదుర్కొనే అనేక సమస్యలు మన ముందున్నాయి ఈ సమస్యలను పరిష్కరించే కళారూపాలను రచనలను వెలువరించవలసిన అవసరం ఎంతో వుంది. ఈ రచనలు కళారూపాలద్వారా ప్రజలనుత్తేజ పరచి, ఉద్యమ పురోగమనానికి తోడ్పడాలని [illegible] రచయితల, కళాకారుల ప్రత్యేకత కోరుతుంది.

దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక [illegible] ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ఈనాడు కలిగిన అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి పార్టీ శాఖ, ప్రతి పార్టీ సభ్యుడూ కార్యోన్ముఖులు కావాలనీ, తమ చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించాలనీ ప్రదేశ్ సమితి విజ్ఞప్తి చేస్తోంది.

వ్యాఖ్యలు-విమర్శలు

ఇండోనేషియాలో పెచ్చరిల్లుతున్న కమ్యూనిస్టు వ్యతిరేకత

సెప్టెంబరు 30 తేదీ తిరుగుబాటుకు నాయకత్వం వహించినట్లు చెప్పబడుతున్న సుకర్నో అంగరక్షక దళాధిపతి లెఫ్టినెంట్ కర్నల్ ఉంటాంగ్ అరెస్టుతో, ఇండోనేషియా మితవాద శక్తులు అక్కడ ప్రారంభమైన కమ్యూనిస్టు వ్యతిరేక దాడి పరాకాష్ట నందుకున్నట్లు కన్పిస్తున్నది.

అసలీ తిరుగుబాటును [illegible] పుట్టుపూర్వోత్తరాల గురించీ, దానిని ప్రారంభించిన శక్తుల గురించీ సమగ్రమైన సమాచారం యింకా లభించటం లేదు. అయినా అది పూర్తిగా విఫలమైనట్లే స్పష్టమౌతున్నది. సైన్యంలోని ఉన్నత స్థానాల్లో వున్న మితవాద శక్తులు. [illegible] ప్రస్తుత సంఘటనను కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదాన్ని సృష్టించటానికి [illegible] సఫలమైనాయి.

ఈ శక్తులు జకర్తాలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యాలయాన్ని, మహిళా, విద్యార్థి సంఘాల [illegible] అంటించాయి. [illegible] కమ్యూనిస్టు [illegible].

[illegible] ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ [illegible] (14) [illegible] అభివృద్ధి నిరోధక [illegible]

లించడానికి కృతనిశ్చయమై వున్నది కమ్యూనిస్టు పార్టీకి [illegible] సభ్యులు [illegible] వున్నా అని ఈ దాడినుండి ఆత్మరక్షణ చేసుకొనే [illegible] గోచరిస్తున్నది.

మితవాదంవైపు మొగ్గు

మలేషియాను ఎదిరించేందుకు [illegible] సైనికాధికారవర్గం విధానంలో ఎలాంటిమార్పు లేదని [illegible] చెబుతున్నది అయినా, యితర సమస్య లన్నింటి విషయంలో మితవాదంవైపు మొగ్గు స్పష్టంగా గోచరిస్తున్నది. సైనికాధికారులు ఏర్పాటు చేసిన పలు [illegible] అమెరికన్ రాయబారి ప్రత్యక్షం [illegible] కనిపిస్తున్నాయి. [illegible] అమెరికాను ప్రశంసించే [illegible] ఇండోనేషియా అమెరికాల సహకారం ఇకపై [illegible] పెరగాలనే [illegible] వినవస్తున్నది.

ఈ పరిణామాన్నిబట్టి అతివాద, మితవాద శక్తులమధ్య సామరస్యం సాధించేటందుకూ, అంతరంగిక సమస్యలను పరిష్కరించేటందుకూ, సుకర్నో ప్రయత్నించవలసిన దశ యికముగిసినట్లే కనిపిస్తున్నది. కమ్యూనిస్టులను అణచివేయాలనే, దేశీయ రాజకీయ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలనే సైనికాధికారుల పట్టుదల [illegible]

ఇండోనేషియాలాంటి దేశంలో అభ్యుదయ శక్తులను [illegible]

ఈ శక్తులను [illegible] భారత్‌పై పాక్ దురాక్రమణను [illegible] ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ [illegible] 'సుకర్నో' [illegible] ప్రోత్సాహం [illegible].

([illegible] 11)

భారత్ భూభాగాన్ని పాక్‌కు కట్టబెట్టాలని బ్రిటన్ తాపత్రయం

ప్రధాని శాస్త్రి వెల్లడి

[illegible], అక్టోబరు 18

తాను లండన్ వెళ్ళినపుడు అక్కడి 'మిత్రులు భారతదేశం పెద్దదేశం కనుక మీదేశ భూభాగాన్ని కొంత పాకిస్తాన్‌కు కట్టపెట్టమని 'సలహా' ఇచ్చినట్లు ప్రధాని శాస్త్రి నేడిక్కడ జిల్లా రక్షణ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు

పాక్, చైనా దేశాలు భారతదేశంపై దాడి [illegible] కారణాలను [illegible] ప్రధాని ఈ దాడులకు రెండు కారణాలున్నాయని అన్నారు

అందులో ఒకటి భారతదేశం పెద్దదేశం కనుక, తమ భూభాగంలో కొంత భాగాన్ని తేలికగా ఇవ్వగలుగుతుంది [illegible] తప్పును తాను ఇటీవల లండన్ సందర్శించినపుడు అక్కడి 'మిత్రులు' అదేవిధంగా భారత భూభాగాన్ని కొంత పాకిస్తాన్‌కు కట్టబెట్టి సమస్యను పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చారని ప్రధాని శాస్త్రి అన్నారు

మన దేశంలోని ఒక అంగుళంభూమి మనకు ఎంతో ప్రీతిపాత్రమైనది. కనుక స్వతంత్ర దేశమైన భారతదేశం తన భూభాగాన్ని ఏ మాత్రం ఇవ్వటంగాని, వదులుకోవటంగాని సాధ్యం కాని పని అని ఆయన అన్నారు.

మరో కారణం ఏమిటంటే భారతదేశ శాంతియుత విధానాలను చైనా-పాక్ దేశాలు భారతదేశపు బలహీనతగా భ్రమిసి వుండవచ్చునని ఆయన చెప్పారు.

పాక్ దురాక్రమణ విషయంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న వైఖరిని ప్రస్తావిస్తూ [illegible] కాశ్మీర్ సమస్య ఏమిటో తెలిసినప్పటికీ "ఈ దేశంలో నివసిస్తున్న వీరికి మాత్రం ఈసమస్య ఇంతవరకు అర్థం కాకపోవడం ఆశ్చర్యకరంగా వుంది' అని ఆయన అన్నారు "మనదేశంలో వుండే అర్హత వీరికి వుందా?" అని ఆయన ప్రశ్నించారు

ఇండోనేషియా ఘటనలను ప్రస్తావిస్తూ [illegible] నిర్బంధంలో వున్నదీ, లేక స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ వున్నదీ ఇంతవరకూ తెలియరావటంలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనా కొత్త తగాదాలేవో సృష్టిస్తూ వున్నదని, [illegible] చైనా సహాయం చేస్తూ వున్నది అయితే ఇప్పుడు [illegible] ప్రయత్నంలో చైనా భాగస్వామిగా వున్నట్లు తెలియవస్తున్నదని అన్నారు.

పాక్ సైనిక దళాలు మనపై దాడిచేసిన అనంతరమే భారత దళాలు సైనిక చర్యను చేపట్టాయని శ్రీ శాస్త్రి చెప్పారు.

భారతదేశం నిరసన పత్రాలను [illegible] భద్రతా సంఘానికి నివేదించటమో చేస్తుందని పాకిస్తాన్ తప్పుగా అంచనాలు వేసుకున్నదని ఆయన తెల్పారు.

దురాక్రమణను సైనికంగానే ఎదుర్కొనాలని మనం నిర్ణయించుకున్నాం అని ఆయన చెప్పారు.

ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలని, దేశం యుద్ధంలో చిక్కుకుని ఉండగా ఆహార ధాన్యాలకై ఏ దేశాలపై ఆధారపడటం తగదని ఆయన చెప్పారు.

పొదుపు చేయటంద్వారా, ఆహార ధాన్యాల దుబారాను తగ్గించటంద్వారా ప్రజలు తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలని ఆయన చెప్పారు.

నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ గత [illegible] సంవత్సరాలలో దేశరక్షణ విషయంలో తనకున్న [illegible] పై తాను నిలబడే లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజానీకమంతా త్యాగాలకు సిద్ధం కావాలని అన్నారు.

ఏ పరిస్థితులలోనూ భారతదేశం ఒక్క అంగుళం భూభాగాన్నికూడా [illegible] కాశ్మీర్ సమస్యపై భారత ప్రజల అభిప్రాయాలను [illegible] గుర్తించారని అన్నారు

వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే విధానానికి భారతదేశం కట్టుబడి వున్నదని [illegible] నేపాల్ దేశాలతో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొని స్నేహ సంబంధాలను ఏర్పరుచుకొన్నదని ఆయన వివరించారు.

పాకిస్తాన్ భారత్‌పట్ల శత్రుత్వ ధోరణి అవలంబించటం వలన పరిస్థితి [illegible] భారతదేశంపై దురాక్రమణ చర్యలకు పాక్ దిగిందని ఆయన తెల్పారు.

సాయుధ [illegible] పాకిస్తానీలు భారతదేశాన్ని వదలిపెట్టి పోయేంతవరకు భారత అధీనంలోని పాక్ భాగాన్ని భారత్ ఏమాత్రం వదలదని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మాట్లాడుతూ, అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధసహాయం చేయుటం భారత్‌పట్ల అమెరికా శత్రుత్వం అవలంబించటంగా పరిగణించవలసివుందని ప్రధాని నాయకత్వాన్ని [illegible] తరుణం ఆసన్నమైందని అన్నారు.

నంబూద్రిపాద్‌పై డా. లోహియా విమర్శ

హైదరాబాద్ అక్టోబరు 18

టిబెట్‌పై చైనా అధికారాన్ని గురించి [illegible] భారతదేశం చైనాతో ప్రత్యక్ష సంప్రదింపులకు పూనుకోవాలన్న శ్రీ నంబూద్రిపాద్ సూచన 'ఆ తెలివితేటల ప్రదర్శన' [illegible] కన్పిస్తున్నదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నేడు వ్యాఖ్యానించారు.

[illegible] 'అంతర్జాతీయ కమ్యూనిస్టుల శాంతి [illegible] గురించిన హితోపదేశాలు కట్టిపెడితే మంచిది.

'మన సమస్యలన్నింటికీ మన రాజకీయాలే మూలం. మన పరిస్థితుల్ని ఎలా రక్షించుకోవాలో మన సొంత దృష్టితోనే ఆలోచించుకోవాలి' అని ఆయన అన్నారు.

"తమభూమి ఒక్క అంగుళం మేర మరొకరు ఆక్రమిస్తే చైనావారు ఏమిచేసి వుండేవారో శ్రీ నంబూద్రిపాద్ చెప్పాలి" అని ఆయన అన్నారు.

"భారత పాకిస్తాన్‌లు రెండు రాజ్యాలుగా వున్న తరుణం పరస్పరం ఆవేశ కావేషాలు [illegible]" అని ఆయన అన్నారు.

[illegible] 1947 నాటికి పూర్వమున్న [illegible] అని ఆయన అన్నారు.

[illegible] దేశరక్షణ [illegible] ఏర్పాటు [illegible]

ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

సైనికాధికారుల చర్య: త్వరితగతిని విషమిస్తున్న పెకింగ్-జకార్తా సంబంధాలు

చైనా వాణిజ్యకార్యాలయంపై జరిపినదాడికి క్షమాపణ చెప్పుకోవాలని పెకింగ్ డిమాండ్

చైనా వ్యతిరేక వెలువను అరికట్టక పోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

సింగపూర్, అక్టోబరు 18

ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీని నిషేధించినట్లు ... రేడియో తెలిపింది.

ఆఫ్రో ఆసియా మహాసభ పరిస్థితులన్నీ అనుకూలంగా వున్నాయి

అల్జీరియా మంత్రి ప్రకటన

వామపక్ష చైనా ఖండన

పాకిస్తాన్ కేంద్రంపై దాడులు

కాన్‌ఫ్రాన్సిస్కోలో నిరసన ప్రదర్శన

వియత్నాంలో అమెరికా విధానాలపై వ్యతిరేకంగా

కేరళలో సర్కింగ్ విద్యాసంస్థల దేశ రక్షణ దీక్ష

"శ్రీ డి. వి. సుబ్బారావును తక్షణం విడుదల చేయాలి"

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 18

అమెరికా నిరంకుశత్వం అయూబ్ తహతహ

ముఖ్యమంత్రికి విజయవాడ కమ్యూనిస్టు సమితి టెలిగ్రామ్

విజయవాడ, అక్టోబరు 18


40 ఆసుపత్రుల్ని ధ్వంసం చేసిన అమెరికా పైశాచికత్వం

సైగాన్, అక్టోబరు 18

జీవ ప్రమాణంలో గొప్ప మార్పు

ఆంధ్రకు తుంగభద్ర నీరు సప్లైసాధ్యం కాదట: మైసూరు శాసనసభలో శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, అక్టోబరు 18



హైదరాబాద్‌లో రక్షణసంఘ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్

విద్యా పథకాల్లో కోత సంభవం?

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా

న్యూఢిల్లీ, అక్టోబరు 18

నంబూదిపాద్ కు శ్రీ జైన్ అభయం

(1వ పేజీ తరువాయి)

సంబూదిపాద్ లేఖ

శ్రీ ఎ. కె. సేన్ ఆగ్రా సందర్శన

ఆఫ్రో ఆసియాదేశాలన్నిటినుండి భారతకు మద్దతు

రేడియో లైసెన్సులలో కొత్త పద్ధతి

హిట్లర్ లో సామ్యం

రక్షణ నిధి

తిరుగుబాటుకు యత్నిస్తే అణచి వేస్తాం

కిన్యా అధ్యక్షుని హెచ్చరిక

'రొడీషియా రాజ్యాంగం తక్షణం రద్దుచేయాలి'

బ్రిటన్ కు ఆఫ్రికా ఐక్యతా సంస్థ తీర్మానంలో విజ్ఞప్తి

కామన్వెల్త్ దౌత్యానికి ఇయాన్‌స్మిత్ నిరాకరణ

అక్రా, అక్టోబరు 18

రొడీషియా 1961 రాజ్యాంగాన్ని తక్షణం రద్దుచేయాలని బ్రిటన్‌ను ...

విల్సన్ విజ్ఞప్తి

భారత్ కు వెయ్యి కిలోవాట్ల రేడియోట్రాన్స్మిటర్

త్వరలో నే యుగోస్లావియా సప్లై

న్యూఢిల్లీ, అక్టోబరు 18

గాదేపూడిలో కలరా: ఇద్దరి మృతి

తెనాలి, అక్టోబరు 19

కృష్ణా, ఉభయగోదావరులలో మిల్లుల్ద్వారా ధాన్యసేకరణ

రివెన్యూబోర్డు సభ్యుడు శ్రీ గ్రీన్ వెల్లడి

విజయవాడ, అక్టోబరు 18

పౌరరక్షణ అభివృద్ధికి చర్యలు

హోంశాఖ పౌరరక్షణ సలహాసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, అక్టోబరు 19

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 18-10-65 నాడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
నంబర్లు:	విజయవాడ రు.	34 50	46 00
"	కాకినాడ	34 50	46 00
"	చిత్తూరు	—	—
అక్కుళ్లు:	విజయవాడ	29 25	39 00
"	తాడేపల్లిగూడెం	29 25	39 00
"	కాకినాడ	29 25	39 00
"	ఆముదాలవలస	29 25	39 00
పన్నకృష్ణకాటుకలు	తాడేపల్లిగూడెం	31 50	42 00
సన్నాలు:	ఆముదాలవలస	31 50	42 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	46 00

మిల్లు బియ్యం 100 కి

నంబర్లు:	విజయవాడ	రు. 74 06
"	కాకినాడ	74 06
అక్కుళ్లు:	విజయవాడ	63 00
"	తాడేపల్లిగూడెం	63 00
"	కాకినాడ	63 00
"	ఆముదాలవలస	63 00
పన్నకృష్ణ కాటుకలు	తాడేపల్లిగూడెం	67 76
నంబర్లు:	చిత్తూరు	—
సన్నాలు:	ఆముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	74 06

వేరుశనగ

		కొత్తవి	పాతవి
కాయలు	విజయవాడ	97 82	100 00
"	నంద్యాల		—
"	ఆదోని		85 63
"	విజయనగరం		97 77
పప్పు	విజయవాడ		140 00
"	నంద్యాల		—
"	ఆదోని		144 00
"	విజయనగరం		146 66
నూనె	విజయవాడ		290 70
"	నంద్యాల		—
"	ఆదోని		294 00
"	విజయనగరం		301 92

అపరాలు

		కొత్తవి	పాతవి
కందులు:	విజయవాడ		రు. 76 00
"	గుంటూరు		77 00
"	ఆముదాలవలస		—
మినుములు:	విజయవాడ		65 00
	గుంటూరు		69 00
	ఆముదాలవలస		66 66
పెసలు	విజయవాడ	79 00	77 00
"	గుంటూరు		81 00
"	ఆముదాలవలస		88 17
శనగలు	విజయవాడ		152 17

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	75 00
నంద్యాల	పచ్చవి	—

బెల్లం

హిందూపురం	మొదటిరకం	70 00
"	మూడవరకం	45 00
చిత్తూరు	మొదటిరకం	60 00
"	మూడవరకం	39 50

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం రు.	681 81

అమ్మబడును

20×16 సైజు ... (రోటరీ ప్రెస్) అమ్మబడును.

ACCOUNT TEST

(Andhra Pradesh Question/Answers and Summaries Available for Parts: I, II, Executive Officers, Pwd and Zilla Parishad Tests. Apply Account Test Institute, Madras-8.

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి.

టెండరు నోటీసు

రేడియో

గురువారం, అక్టోబరు 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

హైదరాబాద్

విశాఖపట్నం

ఆహార ధాన్యాలలో దుబారా తగ్గింపు

అధికాహారోత్పత్తికి రైతాంగం చొరవ

అవసరమని, ప్రభుత్వ సహాయానికై వేచి వుండరాదని శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

ఔరంగాబాద్, అక్టోబరు 18

ప్రభుత్వ సహాయానికై వేచివుండకనే వ్యవసాయదారుల అధిక ఆహారోత్పత్తి సాధనకు చొరవతీసుకోవాలని ప్రధాని శాస్త్రి నేడిక్కడ అన్నారు.

అవసరమైన మోతాదులో నీటిని, ఎరువులను సరఫరా చేసే దుకు ప్రభుత్వం చేయగలిగినంతా చేస్తుందని, అయితే ప్రభుత్వ సహాయానికై వేచి ఉండక రైతులు అధికాహారోత్పత్తి కార్యక్రమంలో ముందు కడుగేయాలని అన్నారు.

గోదావరి ప్రాజెక్టుకు 'భూమిపూజ' చేసిన అనంతరం ఔరంగాబాద్‌కు 30 మైళ్ళ దూరంలోని పైఠాన్ వద్ద రైతుల నుద్దేశించి శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ దేశంలోని రైతాంగం అధికోత్పత్తికి ఒక్క రోజుకూడా ఆలస్యం చేయకూడదని, కాలే కడుపులతో యుద్ధరంగంలో పోరాటం సర్వనాశనం అని ఆయన అన్నారు. యుద్ధరంగం ఎంత ముఖ్యమైనదో ఆహార రంగం కూడా అంతే ప్రాముఖ్యతను కలిగి వున్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ పట్ల భారత దేశాన్ని బలవంతంగా యుద్ధంలోకి ఈడ్చిందని, భారతదేశం దురాక్రమణదారుస్తో ఆయన ప్రభావంగా త్రిప్పికొట్టిందని హర్షధ్వానాలమధ్య శ్రీ శాస్త్రి అన్నారు.

...

కష్టంగావున్న దృష్ట్యా పచ్చి ఎరువులను తయారుచేయటం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అన్నారు.

మంగుళూరులో ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన చెప్పారు.

భారత్ మెడలు వంచేందుకే అమెరికా ఆర్థికసాయం

ఎ. పి. జైన్ ఉద్ఘాటన

తిరువనంతపురం, అక్టోబరు 18

గోధుమల దిగుమతిలో అమెరికా కల్పిస్తున్న చిక్కులను ప్రస్తావిస్తూ ఆహార ధాన్యాల సరఫరా రూపంలో అమెరికాచేసే ఆర్థిక సహాయం, భారతదేశపు మెడలువంచి పాకిస్తాన్ విధించే షరతులను ఒప్పుకునేటు చేసే ఉద్దేశ్యంతో మాత్రమే చేయబడిందని కేరళ గవర్నర్ శ్రీ ఎ. పి. జైన్ నేడిక్కడ అన్నారు.

అమెరికాగాని, మరే దేశంగాని తీసుకొచ్చే ఒత్తిడికి లొంగి మనదేశం పాక్ షరతులను అంగీకరించదని ఆయన అన్నారు.

...

ఆఫ్రోఆసియా దేశాలతో భారత్ సంబంధాలు పటిష్ఠ మవాలి

మహారాష్ట్ర జనసంఘ్ నాయకుని విజ్ఞప్తి

నాగపూర్, అక్టోబరు 18

భారత - పాకిస్తాన్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్‌లు వహించినపాత్రను విమర్శిస్తూ, మన స్నేహితులెవరో మనకి యిప్పుడు బాగా తెలుసునని, భారతదేశం ఆఫ్రో - ఆసియా దేశాలతో సన్నిహిత సంబంధాల్ని ఏర్పరచుకోవాలని శ్రీ రామ్ చెప్పారు.

భారతదేశాన్ని అణ్వస్త్రనాశనం నుంచి రక్షించడానికి తగు చర్యలు తీసుకోవాలనీ, 20 లక్షల సాయుధ సైనికులను ఏర్పాటు చేయాలనీ, చైనా-పాకిస్తాన్ దురాక్రమణవల్ల ఏర్పడబోయే ప్రమాదాన్ని ఎదుర్కొనుటకు దేశంలో శక్తి కలిగిన ప్రతి పౌరునికీ సర్వత సైనిక శిక్షణ యివ్వాలనీ భారతీయజనసంఘ్ మహారాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సుందర్‌లాల్‌రామ్ ఒక విజ్ఞప్తిచేశారు.

మనం సోషలిజాన్నిగూర్చి ప్రజాస్వామి సోషలిజాన్నిగూర్చి, శాంతి అణ్వస్త్ర దాడినుండి రక్షణ ఏర్పాట్లు చేసుకుంటే వచ్చే సైనిక వ్యతిరేకతలపైన సిద్ధాంత చర్చలు సాగిస్తూ కాల వ్యర్థపరచరాదనీ, ఇమామ్‌పల్లో నిన్న జరిగిన జనసంఘ్ రాష్ట్రశాఖ 11వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ రామ్ చెప్పారు.

దేశం సైనికంగా బలపడడానికి, ఆహారధాన్యాలలో స్వయంపోషకత్వం సాధించడానికి అనువైనకార్యక్రమాన్నీ, విధానాన్నీ మనం అంగీకరించాలని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణ, సరిహద్దుల్లో చైనా చేస్తున్న బెదిరింపుదృష్ట్యా దేశంలో ఏర్పడ్డ నేటి అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని అన్ని రాజకీయపార్టీలను రద్దుచేయాలని అఖిల భారత హిందూ మహాసభ మాజీ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశ్‌పాండే చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణ, చైనా అనుసరిస్తున్న కఠిన చర్యల ఫలితంగా ... లౌకిక వ్యవస్థ, భావస్వాతంత్ర్యం అనే అభిప్రాయాలు అర్థరహితమైనవని శ్రీ పాండే చెప్పారు.

ఆంధ్ర పేపరు మిల్లు పెట్టుబడి షేర్ల జారీ

న్యూఢిల్లీ, అక్టోబరు 17

పి. యల్. 480


మెదక్ జిల్లా రైతు మహాసభ

అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించిన పాక్ పాయిలకు శిక్షలు



శ్రీ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31

మేనేజర్: ఉషా సేల్స్ ప్రైవేట్ లి., 19/20 మూర్ మార్కెట్, మద్రాసు-1 | మేనేజర్: పి. యస్. మల్హోత్రా, 3/121 మౌంట్‌రోడ్, మద్రాసు-6



కొత్త సోవియట్ పుస్తకాలు

1. వలస విధానం - కారల్ మార్క్స్, ఫెడరిక్ ఏంగిల్స్ — వ్యాసావళి 2.00
బ్రిటన్ మొదలైన సామ్రాజ్యవాదదేశాల వలస దోపిడీని, దాన్ని ప్రతిఘటిస్తూ వలసదేశాల ప్రజలు సాగించిన స్వాతంత్ర్య పోరాటాలను వివరించే గ్రంథం.

2. శాంతియుత సహజీవనం — వి. ఐ. లెనిన్ 0.75
ప్రపంచంలో మొట్టమొదట అవతరించిన సోషలిస్టుదేశంయొక్క అధినేత శాంతియుత సహజీవనం ఎందుకవసరమో, దాని ప్రాధాన్యత ఏమిటో తెలియజేస్తూ వ్రాసిన కొన్ని వ్యాసాల సంకలనం.

3. సోషలిస్టు భావశాస్త్రము - సంస్కృతి — వి. ఐ. లెనిన్ 0.20
విద్య, విజ్ఞానం, సాహిత్య వ్యాసంగం, మతం మొదలైన విషయాలపై సోషలిస్టు దృక్పథమెట్టిదో తెలియజేసే పుస్తకం.

4. ఇరవయ్యవ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం — ఇ. వార్గా 3.00
20వ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక నియమాలు ...

5. ప్రజారాసులతో పార్టీ సంబంధం — లెనిన్ అవలోకన — యస్. మొర్కోలోవ్ 0.20

6. వి.ఐ. లెనిన్ సంక్షిప్త జీవితము — లెనిన్ 0.65

7. అయిలీత — అలెక్సెయ్ టాల్‌స్టాయ్ 1.45

8. కామువ — వి. సుటీయేవ్ 0.35

9. మిత్రుని హృదయము — ఇ. కజకేవిచ్ 1.50

10. ముస్‌గెక్ అద్భుతములు — ఆన్నా ... 1.25

11. బొమ్మల కథలు — యస్. మార్షక్ 0.75

12. వ్రేస్ట ముస్సీయులు — సర్గేయ్ స్మిర్‌నోవ్ 0.80

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ADMARK